క్లుప్తంగా

ఓటరు స్లిప్‌ల పంపిణీ

పగిడ్యాల: జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని పది గ్రామ సచివాలయాల పరిధిలోని ఓటు హక్కు కలిగిన ఓటర్లకు స్లిప్‌లు పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. మండల వ్యాప్తంగా 31 పోలింగ్ కేంద్రాలలో 27 వేల మంది ఓటర్లు ఉన్నారని వారందరికీ బూత్ స్థాయి అధికారుల చేత ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయిస్తున్నామని చెప్పారు. ఓటర్లు ప్రలోభాలకు ఆకర్షితులు కారాదని నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యంను కాపాడాలని తహసీల్దార్ స్పష్టం చేశారు.

వేంపెంటలో నేడు పరిచయ కార్యక్రమం

పాములపాడు: మండలంలోని వేంపెంట గ్రామానికి మంగళవారం వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ రానున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి సోమవారం తెలిపారు. గ్రామంలో పరిచయ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడప సందర్శిస్తారన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

కుమారస్వామికి షష్టి పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో షష్టిని పురస్కరించుకుని లోకకల్యాణార్థం ఆదివారం ఆలయ అధికారులు, అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు.

ఫైర్ డీజీపీపై ఫిర్యాదు శోచనీయం

శ్రీశైలంప్రాజెక్ట్: ఏపీ ఫైర్ డీజీపీ పీవీ సునీల్‌కుమార్‌పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం శోచనీయమని అంబేడ్కర్ ఇండియా మిషన్ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ గంగుమాల శోభన్‌బాబు అన్నారు. సోమవారం శ్రీశైలంప్రాజెక్ట్‌లో శోభన్‌బాబు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించడంపై ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపాడనే కారణంగా టీడీపీ నేత వర్ల రామయ్య ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సబబు కాదన్నారు. దళిత వాడలను ప్రత్యేక పంచాయతీగా చేయాలని పీవీ సునీల్‌కుమార్ నేతృత్వంలో ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు జరుగుతున్నాయని, తన ఆశయ సాధనకు జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడంపై స్పందించారే తప్పా ఏరాజకీయ లబ్ధి కోసం కాదని ఖండించారు.

టాపర్లకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న టీచర్లు

వెలుగోడు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 593 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన కే.సాయిచరణ్, 592 మార్కులు సాధించి వై.నితిన్‌లను పలువురు అభినందించారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎన్వీ సుమలత ఆధ్వర్యంలో ప్రభుత్వ టీచర్లు టెస్ట్ టాపర్లను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్, కృష్ణార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుడికి పల్లకీసేవ

మహానంది: మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఈఓ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పండితులు మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి ఆలయ ప్రాకారాల్లో ఊరేగించారు.

సకల జనుల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం



శ్రీశైలంలో మహిళకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత

శ్రీశైలంటెంపుల్: రాష్ట్రంలో ఉన్న సకల జనుల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ రజాక్ తెలిపారు. సోమవారం శ్రీశైలంలోని 4వ బూత్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు శ్రీశైలంలోని 4వ బూత్ పరిధిలోని చండీశ్వర సదన్, స్టాఫ్ క్వాటర్స్, మాణికేశ్వరమాత ఆలయం తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లలో సీఎం జగన్ అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రజాక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం జగన్ మేనిఫెస్టో ప్రకటించారని, మేనిఫెస్టోతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో రాజేంద్రరెడ్డి దంపతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు టీఎండీ.రఫి, లోకేష్, విష్ణు, అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రభావతి, కొటమ్మ, కుమార్, శరత్, రత్నకుమార్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదలకు మేలు

- జగనన్న పాలనలో ఇంటి వద్దకే పథకాలు
- టీడీపీకి ఓటు సంక్షేమానికి చేటు
- వైఎస్సార్‌సీపీని ఎదుర్కొనే దమ్ములేకనే ప్రతిపక్షాల కూటమి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, బుడ్డా శేషారెడ్డి



మసీదుపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, చిత్రంలో బుడ్డా శేషారెడ్డి

మహానంది: సీఎం జగన్‌తోనే పేదలందరికీ మేలు జరుగుతుందని, అందరూ మెచ్చే ప్రజారంజక పాలన జగనన్నకే సాధ్యమని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. టీడీపీకి ఓటేస్తే సంక్షేమానికి చేటు పడుతుందని, పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు, లబ్ధిదారులు క్యూలో నిలబడాల్సి వస్తుందని, అదే జగనన్నకు ఓటేస్తే పింఛన్‌తో పాటు సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే వస్తాయన్నారు. మసీదుపురం, సీతారామాపురం, నందిపల్లె, గోపవరం, తమ్మడపల్లె, బొల్లవరం గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మసీదుపురంలో సర్పంచ్ లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ మునగాల మల్లికార్జున రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ.. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ప్రజలు ఒక్కసారి ఆలోచన చేసి బాధ్యతగా ఓటు వేయాలన్నారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అన్నారు.

అధికారం కోసం దొంగ హామీలు

అధికారం కోసం చంద్రబాబునాయుడు దొంగ హామీలు ఇస్తున్నారని, ప్రజలు నమ్మి మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి అన్నారు. కూటమి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు చేసిందేమి లేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా గతంలో కంటే మరింత మెరుగ్గా మేనిఫెస్టోను రూపొందించి పేదల పట్ల సీఎం జగన్ ప్రేమను చాటుకున్నారన్నారు. ఇంటింటికి సంక్షేమ కాంతులను నింపిన సంక్షేమ సారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో శిల్పా భువనేశ్వరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, మసీదుపురం సర్పంచ్ కాకనూరు లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ మునగాల మల్లికార్జునరెడ్డి ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళారెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గాజులపల్లె కిట్టు, గోపవరం సర్పంచ్ వంకె సుదర్శనం, నాయకులు కాకనూరు మహేశ్వరరెడ్డి, సాగేశ్వరరెడ్డి, మహానందిరెడ్డి, మాదిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఏవీ కృష్ణారెడ్డి, పుల్లయ్యయాదవ్, గోపాల్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ కొమ్మా ప్రతాప్‌రెడ్డి, గజ్జి పెద్దపక్కీరయ్య, బండి రమణయ్య, శ్రీనివాసులు, ఎస్సీ సెల్ కన్వీనర్ కోలా శ్రీనివాసులు, మైనార్టీ నేత షరీఫ్, బెస్త సంఘం నేత నందిపల్లె మహేష్, బుడ్డారెడ్డిగారి పెద్దిరెడ్డి, జమాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేశాం...మీ ముందుకు వస్తున్నాం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మంచి జరిగిందని, మంచి చేశాం కాబట్టే మీ ముందుకు వస్తున్నామని.. మమ్మల్ని మరోసారి ఆశీర్వదిస్తే మీకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ప్రతి ఇంటా నవరత్నాల కాంతుల వెలుగులు చేకూరాయన్నారు. పేదలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే దమ్ము లేకనే టీడీపీ పొత్తులు పెట్టుకుని వస్తుందని ప్రజలకు గుర్తు చేశారు. మన జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఎన్నికలు కావడంతో మీ కోసం వందల సార్లు బటన్ నొక్కి సంక్షేమ కాంతులు నింపిన జగనన్న కోసం ఫ్యాను గుర్తుపై రెండు బటన్లు నొక్కి ఓటేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కోట్ల నిధులు మంజూరు చేశామని, సేవా కార్యక్రమాల కోసం తన వంతుగా సొంత డబ్బు వెచ్చించానని గుర్తు చేశారు.

జగనన్న సంక్షేమ పాలనను కొనసాగిద్దాం

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్
- బొల్లవరం, రోళ్లపాడులో ఇంటింటి ప్రచారం



రోళ్లపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్



బొల్లవరంలో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్

నందికొట్కూరు రూరల్ : సంక్షేమ పథకాలతో పేదలకు అండగా నిలిచిన జగనన్న పాలనను కొనసాగిద్దామని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా అర్హులైన లబ్ధిదారులకు నేరుగా నగదును జమ చేసిన ఏకైక సీఎం జగనన్నే అన్నారు.

మోసం చేయడం చంద్రబాబుకు అలవాటే

ఎన్నికల సమయంలో బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ అన్నారు. 2014 ఎన్నికల హామీలలో ఎన్నో వాగ్దానాలిచ్చి గాలికొదిలేశారని చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మొద్దని అన్నారు. ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, సర్పంచ్ లక్ష్మి దేవమ్మ, మండలాధ్యక్షుడు రవియాదవ్, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, ఉప సర్పంచ్ సురేష్‌యాదవ్, నాయకులు రాఘవరెడ్డి, కాంతారెడ్డి, నాగభూషణంరెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోతో ప్రజా సంక్షేమం

మిడుతూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని నందికొట్కూరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని రోళ్లపాడు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారన్నారు. ప్రస్తుత మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్ధికి దోహదపడేలా ఉందన్నారు. జగనన్న పాలనలో దేశచరిత్రలో ఎవరూ చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించారన్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ పేరెడ్డి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్‌రెడ్డి, పీరుసాహెబ్‌పేట సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రవికుమార్, సర్పంచ్‌లు నాగస్వామి రెడ్డి, ఫణిభూషణ్ రెడ్డి, నాయకులు పేరెడ్డి మురళీ మోహన్ రెడ్డి, మల్లు శివనాగిరెడ్డి, తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి, చిన్న రామచంద్రారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటు వేయండి



ముసలిమడుగులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి

కొత్తపల్లి: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలు అవుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాకపోతే ప్రజలకు అందే సంక్షేమం కుంటుపడుతుందని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాతమాడుగుల, ఎర్రమఠం, ముసలిమడుగు, చిన్నగుమ్మడాపురం, పెద్ద గుమ్మడాపురం, సింగరాజుపల్లె, బట్టువారిపల్లె, శివపురం, ఎం.లింగాపురం, గోకవరం, ఎదురుపాడు, జడ్డువారిపల్లె, కొక్కెరంచ, నాగంపల్లి గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా ఆయన అన్ని గ్రామాల్లోని ముఖ్యనాయకులతో భేటీ అయ్యి సార్వత్రికల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్‌కు, ఎంపీ అభ్యర్థిగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఓట్ల కోసం దొంగలు వస్తున్నారు.. జాగ్రత్త

ఎన్నికల్లో ఓట్ల కోసం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల దొంగలు ముకుమ్మడిగా వస్తున్నారని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఎంపీ పోచా అన్నారు. దొంగ పార్టీలు ఇచ్చే దొంగ హామీలు నమ్మితే ప్రజలందరినీ నట్టేట ముంచుతారని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతామన్నారు. జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ(రంగ), మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, కో-ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, సర్పంచులు బాల ఎల్లయ్య, షేక్ నాజియ, విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ శివన్న, నాయకులు పి.నాగలక్ష్మిరెడ్డి, వెంకటనాయుడు, అచ్చిరెడ్డి, రామసుబ్బారెడ్డి, మహబూబ్ బాషా, మల్లికార్జున రెడ్డి, ఆర్‌ఎంపీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం నియోజకవర్గ బరిలో 18 మంది

ఆత్మకూరు: అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీశైలం నియోజకవర్గం అభ్యర్థుల విత్‌డ్రాల అనంతరం మిగిలిన అభ్యర్థులు బరిలో నిలిచారని 18 మంది అని ఎన్నికల అధికారిణి సుధారాణి తెలిపారు. మొత్తం 19 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నాగమల్లికార్జునరెడ్డి తన నామినేషన్‌ను ఉప సంహరించుకోవడంతో 18 మంది బరిలో ఉన్నారన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. శిల్పా చక్రపాణి రెడ్డి(వైఎస్సార్‌సీపీ), బుడ్డా రాజశేఖర్‌రెడ్డి (టీడీపీ), మధు (ఎస్పీ సమాజ్), మహ్మద్‌ఇనూస్ (సోషియల్ డెమోక్రటిక్), జి.మల్లికార్జున(నేషనల్ మహాసభ), కమ్మపల్ల మధుగౌడ్ (నవభారత నిర్మాణసేవా పార్టీ), సుష్మిత (జై భీమరావు పార్టీ), జయ నారపురెడ్డి (జాతీయ జనసేన పార్టీ), లోకేశ్వరరెడ్డి (జైహిందూ పార్టీ), నాగేశ్వరరావు (జాతీయ చేతివృత్తుల వేదిక పార్టీ), మహ్మద్ సికిందర్ (జయ భారత్ నేషనల్ పార్టీ), తిమ్మయ్య, జయకుమారస్వామి, ఈశ్వర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి (ఇండిపెండెంట్‌లు), సయ్యద్ ఇబ్రహీం (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), చంద్రశేఖర్ (బహుజన సమాజ్ పార్టీ) అభ్యర్థులుగా బరిలో ఉన్నట్లు ఆమె వెల్లడించారు.బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికలు



శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు

ఆత్మకూరు: పట్టణంలో వైఎస్సార్‌సీపీలోకి వలసలు రోజురోజుకు అధికమవుతున్నాయి. సోమవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వెంగళ్‌రెడ్డినగర్‌కు చెందిన 60 కుటుంబాల సభ్యులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి వైఎస్సార్‌సీపీ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రానున్న ఎన్నికల్లో తనతండ్రి శిల్పా చక్రపాణిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వెంగళ్‌రెడ్డి నగర్‌కు చెందిన కార్పెంటర్ రమణ ఆధ్వర్యంలో షేక్‌మహ్మద్, కరిముల్లా, షఫీవున్నా, నూర్‌బాషా, షఫీముత్తుజా, రోషన్ మాట్లాడుతూ తాము ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యకర్తలను ప్రతిఒక్కరినీ కలుపుకుని వెళ్తున్నారన్నారు. తమకు అన్ని సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం వల్ల తాము టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సయ్యద్‌మీర్, కార్పెంటర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

మహానంది: శ్రీశైలం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా సమష్టిగా పని చేయాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు, నియోజకవర్గ యువనేత శిల్పా కార్తీక్‌రెడ్డి తెలిపారు. బండిఆత్మకూరులో మాజీ సర్పంచ్ రాజంరెడ్డి సుజాతమ్మ ఆధ్వర్యంలో సోమవారం 50 కుటుంబాలకు చెందిన వారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి శిల్పా కార్తీక్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలన్నారు. ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలంతా వైఎస్సార్‌సీపీ వెంటే



రోఖియాబీ దర్గాలో శ్వేతారెడ్డి, గుండ్రెడ్డి రాఘవరెడ్డి

వెలుగోడు: ముస్లిం మైనారిటీలంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని శ్రీశైలం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి కుమార్తె శ్వేతారెడ్డి అన్నారు. సోమవారం శ్వేతారెడ్డి పట్టణంలోని మైనారిటీ ఏరియాలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముస్లిం మహిళలు శ్వేతారెడ్డిని ఆప్యాయంగా పలకరించి తమ ఓటు ఫ్యాన్ గుర్తుకే అంటూ మద్దతు తెలిపారు. అంతకుముందు పట్టణంలోని రోఖియాబీ దర్గాలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డితో కలిసి శ్వేతారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు యూనిస్, సర్పంచ్ జయపాల్, మండల కార్యదర్శి కే.రామ్మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, ఖాదర్‌వలి, షంషీర్ అలీ, ఎంపీటీసీలు చాంద్‌బాషా, చికెన్‌బాబు, నసిరుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఎన్నికల ప్రచారం



నల్లకాల్వలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా భాగ్యలక్ష్మి



ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని వృద్ధులను కోరుతున్న మాన్వితారెడ్డి

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం సాగుతోంది. సోమవారం పట్టణంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం హోరెత్తింది. పట్టణంలోని 2, 11, 24, 12, 15 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి సతీమణి శిల్పా భాగ్యలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన భర్త శిల్పా చక్రపాణిరెడ్డికి మరో అవకాశం ఇవ్వాలన్నారు. అలాగే పట్టణంలోని 20, 21, 22 వార్డుల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి కోడలు శిల్పా మాన్వితారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షులు సయ్యద్‌మీర్, రంగస్వామి, లక్ష్మమ్మ, బోయ పార్వతి, శంకర్, పోస్టల్ రాముడు, శ్రీనివాసరెడ్డి, జయకృష్ణ, తిమ్మయ్య, రమణ, ముర్తుజా, చాంద్‌బాషా, రఫిక్, కరిముల్లా, మబుల్, మహబూబ్‌బాషా, దర్గమ్మ, మేరమ్మ, కమలమ్మ, లక్ష్మి, షఫీవుల్లా, మారబోతుల విజయ్‌కుమార్, పాణ్యం పార్వతి, వరాల మాలిక్, లాలు, షాకీం, సుశీలభాయ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల కాల్వలో..

మండలంలోని నల్ల కాల్వలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ ఇన్‌చార్జ్ సురేష్‌రెడ్డి, ఉమామహేశ్వరి, శ్రీదేవి, సునీత మాట్లాడుతూ సిద్ధాపురం చెరువు నుంచి ప్రతిఏడాది రెండు పంటలకు సాగునీరు అందాలంటే మళ్లీ శిల్పా చక్రపాణిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. సుబ్బారెడ్డి, శ్రీనివాసగౌడ్, యల్లయ్య, వెంకటసుబ్బయ్య, విశ్వనాథరెడ్డి, గోవిందనాయక్, రాంబాబునాయక్, ఎంపీటీసీ శాంతమ్మ, రవి పాల్గొన్నారు.

శ్రీపతిరావుపేటలో..

మండలంలోని శ్రీపతిరావుపేట గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి గెలుపు కోసం ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ దుర్గాప్రసాద్‌రెడ్డి, ఉమాదేవి, వీణ, సర్పంచ్ వాణి పుల్లారెడ్డి, శంకరయ్య, రాజశేఖర్, సుబ్బారెడ్డి, చిట్యాల పుల్లారెడ్డి, వెన్న భాస్కర్‌రెడ్డి, మనోహర్, ధనుంజయ, సిద్ధయ్య, రక్షకుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభ అట్టర్ ఫ్లాప్



చంద్రబాబు మాట్లాడుతుండగానే 70 శాతం ఖాళీ అయిన సభా ప్రాంగణం

జూపాడుబంగ్లా: తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబు సోమవారం నందికొట్కూరులో నిర్వహించిన బహిరంగసభ అట్టర్‌ఫ్లాప్ అయ్యిందని స్వయంగా టీడీపీ నాయకులే చర్చించుకోవడం గమనార్హం. సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభం కావాల్సిన చంద్రబాబు సభ 7.42 గంటలకు ప్రారంభమైంది. రాత్రి 8 గంటలకు చంద్రబాబు ప్రసంగం ప్రారంభించగా పది నిమిషాల తర్వాత సభకు వచ్చిన టీడీపీ కార్యకర్తలు గుంపులు గుంపులుగా వెనుదిరిగి వెళ్లడం గమనార్హం. చంద్రబాబు నాయుడు ప్రసంగం 8.36 గంటలకు పూర్తికాగా అప్పటికే 70శాతం మేర సభా ప్రాంగణం ఖాళీ అయ్యింది. ఇదిలా ఉండగా సభా ప్రాంగణంలో ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, బీజేపీ, జనసేనల ఫ్లెక్సీలు కనబడలేదు. మాండ్ర, గౌరు, ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య ఫెక్సీలు మాత్రమే కనిపించాయి.

పగిడ్యాల : చంద్రబాబు సభకు ఎవరూ రారనే తలంపుతో ఒక్కొక్కరికి రూ.300, క్వార్టర్‌సీసా ఇచ్చి గ్రామాల నుంచి కార్యకర్తలను సభకు తరలించారు. అందులో మహిళలు చంద్రబాబు రాక ముందే సభా ప్రాంగణం నుంచి వెళ్లిపోయారు. జెండాలు మోసిన పిల్లలకు రూ. 100, సభకు వచ్చిన అక్కా చెల్లెమ్మలకు రూ. 300లు కూలీ ఇస్తేనే కూరగాయల బుట్టలు చేపట్టి వచ్చారని టీడీపీ శ్రేణులే చర్చించుకోవడం విశేషం. ఇక తమ్ముళ్లు మందులో తూగిపోవడం కొసమెరుపు.

దారా సుధీర్‌ను గెలిపించండి



ఆంజనేయనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి

పగిడ్యాల: రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి బలపరిచిన నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి ఓటర్లను కోరారు. సోమవారం ఆంజనేయనగర్, బీరవోలు గ్రామాల్లోని ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి జగనన్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, వైస్ ఎంపీపీలు పల్లె అరుణమ్మ, బోరెల్లి శ్యామలమ్మ, కోఆప్షన్ సభ్యులు అస్లాంబాషా, ఎంపీటీసీలు పగడం గోపాల్, మిద్దె స్వాములు, సచివాలయ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు బరిలో 18 మంది

నందికొట్కూరు: నందికొట్కూరు అసెంబ్లీ ఎన్నికల బరిలో 18 మంది అభ్యర్థులు నిలిచారని ఆర్‌ఓ దాసు తెలిపారు. 21 మందికి గాను ముగ్గురు బండి జయరాజు, తేనే నాగరాజు, కాకరవాడ చిన్న వెంకటస్వామి విత్‌డ్రా చేసుకున్నారన్నారు. డాక్టర్ దారా సుధీర్ (వైఎస్సార్‌సీపీ), గిత్తా జయసూర్య(టీడీపీ), గద్దల లాజర్ (బీఎస్పీ), పల్లె నాగ రాజు (ఇండియా ప్రజా బంద్), కే. వెంకటేశ్వర్లు (జేసీబీపీ), ఇండిపెండెంట్లు.. ఎం, బాలరాజు, జయన్న, బండి రంగయ్య, గదె సుధీర్, శ్రీనివాసులు, సాగరాజు మునెయ్య(ఎల్‌సీపీ), చిమ్మె వెంకటరమణ (బీసీవైపీ), శాబోలు లింకన్‌రాజు (ఎస్‌డీపీ), ఆర్థర్ (కాంగ్రెస్) , బోరెల్లి వెంకటరాముడు (జేఎంఎన్‌పీ), పూల హరిబాబు (ఏఆర్‌పీపీ), రాజేష్ (సమాజ్‌వాది), సగినేల వెంకటేశ్వర్లు (అన్న వైఎస్సార్‌సీపీ), కరుణాకర్ (ఎస్ఆర్‌పీ) బరిలో ఉన్నారన్నారు.

'బుడ్డా రాజశేఖరరెడ్డీ నోరు అదుపులో పెట్టుకో'



లింగాలగట్టులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్రీశైలంప్రాజెక్ట్: టీడీపీ నేత బుడ్డా రాజశేఖరరెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లింగాలగట్టు బోయవాల్మీకి సంఘం అధ్యక్షుడు మీనిగ చెన్నయ్య, కృష్ణవేణి మత్స్యసహకార సంఘం నాయకులు నల్లబోతుల శ్రీను అన్నారు. సోమవారం లింగాలగట్టు గ్రామంలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. శనివారం బుడ్డా రాజశేఖరరెడ్డి లింగాల గట్టు ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులను బూతులు తిట్టారన్నారు. ఇదే బుడ్డా రాజశేఖరరెడ్డి గతంలో ఎమ్మెల్యేగా గెలిచింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనేనని, ఆయన పార్టీ నాయకులను దుర్భాషలాడటం ఏ మాత్రం సహించలేనిదన్నారు. తాము కూడా ఆయన లాగే మాట్లాడగలమని.. అయితే ఆయనలా సంస్కారహీనులము కాదన్నారు.

దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగి మృతి

మహానంది: మహానంది దేవస్థానంలో గుమస్తాగా చేరి సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ పొందిన పాతకోట బాలసుబ్రహ్మణ్యం (బాబురావు) మృతి బాధాకరమని ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అన్నారు. సోమవారం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబసభ్యులకు రూ. 25 వేలు అందించారు.